అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 11 ఏప్రిల్ 2023 పేజీలు : 04

జగన్ రద్దు చేసిన పథకాలన్నీ.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తాం

- టీడీపీ యువనేత నారా లోకేష్ వెల్లడి

బిసి ప్రతినిధులతో మాట్లాడుతున్న యువనేత నారా లోకేష్

శింగనమల నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్

అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వైసీపీ హయాంలో సీఎం జగన్ రద్దు చేసిన పథకాలన్నీ టీడీపీ అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు నిర్మిస్తాం, మొబైల్‌లో బటన్ నొక్కగానే ప్రభుత్వమే మీ ఇంటికి శాశ్వత బిసి కుల దృవీకరణ పత్రాలు పంపించే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. యువగళం పేరుతో యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 66వ రోజు సోమవారం అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. సోదనపల్లి క్రాస్‌లోని విడిది కేంద్రం నుంచి సోమవారం ఉదయం పాదయాత్ర ప్రారంభమైంది. సోదనపల్లి శివారులో గొర్రెల పెంపకం దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దమట్ల గొంది వద్ద యువ నేతకు గ్రామస్తులు స్వాగతం పలికారు. గ్రామంలో ఘనంగా మహిళలు హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. సలకం చెరువు గ్రామం ప్రారంభంలో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. పాదయాత్ర దారిలోనే ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించి అధికారంలోకి రాగానే డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సలకం చెరువు బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించి వారి ఇక్కట్లను తెలుసుకున్నారు. అనంతరం సలకం చెరువు నుంచి కొరివిపల్లి, ఉల్లికల్లు మీదుగా ఉల్లికుంట పల్లి వద్దకు పాదయాత్ర కొనసాగింది. మంగళవారం ఉదయం తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలందరినీ మోసగించిందని, బిసిలకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారిమల్లించారని ఆరోపించారు. యాదవులకు టీడీపీ అధికా ప్రాధాన్యత ఇచ్చిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ కార్పోరేషన్ ఏర్పాటుచేసి సబ్సిడిరుణాలు ఇస్తామన్నారు. బిసిలకు పుట్టినిల్లు టీడీపీ అని ఆయన వివరించారు. టీడీపీఅధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా ప్రకారం బిసిలకు నిధులు, రుణాలు మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక బిసి యువతకు ఉద్యోగాలు తేవడమే కాకుండా బిసి యువతను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తామని ఆయన వెల్లడించారు. బిసి రెసిడెన్షియల్ పాఠశాలను వైసీపీ గాలికి వదిలిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి సంక్షేమ హాస్టళ్లను మెరుగు పరుస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగనమల నియోజకవర్గ టీడీపీ టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవనాయుడు, ఆలం నరసనాయుడు, శింగనమల నియోజకవర్గ టిడిపి నేత బండారు శ్రావణి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తు....

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ ర్యాలీ చేస్తున్న మాజీ మంత్రి సునీత,టిడిపి నాయకులు., విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఏప్రిల్10ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్ర భవిష్యత్ బాగుపడదని మాజీ మంత్రి పరిటాల సునీత, రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలపెంపును నిరసిస్తూ అనంతరూరల్ మండలం బళ్లారి బైపాస్ రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పామురాయిరఘుమహిళానాయకురాలు, మహిళాకార్యకర్తలు, వివిధఅనుబందసంఘాలఅధ్యక్షులు, ఉపాధ్యాక్షులు,నాయకులు, కార్యకర్తలు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అంతకు మునుపు బళ్లారి రోడ్డు నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు అవుతున్న రైతులకు,ప్రజలకు ఏమాత్రం న్యాయం జరిగిందిలేదన్నారు.రైతులకు 9గంటల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి నేడు ఆ హామీని తుంగలోతొక్కి రైతులను మోసగించడం జరుగుతుందన్నారు. రైతులు వేసిన పంటలకు ఎండిపోవడం జరుగుతున్నాయని వాటికి జవాబుదారీ ఎవరని ప్రశ్నించారు.

వైఎస్ జగన్ అధికారంలోకి వస్తే అందరి భవిష్యత్ బాగుంటుందని ఊరూర తిరిగి ప్రచారం చేసిన ఎమ్మెల్యేలు,నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారన్నారు.చొక్కా పట్టుకుని నిలదీస్తే రైతుల,ప్రజల విలువ తెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ సమస్య ఎప్పుడైనా వచ్చిందా అని ప్రశ్నించారు.పగలు 12 గంటలు విద్యుత్‌ను రైతులకు,అదే విధంగా గృహలకు 24 గంటలు అధించిన ఘనత టిడిపిదేన్నారు.

కేంద్రం ఏది చెబితే అది సిఎం చేయడంతో పాటు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తు వారిని అప్పుల పాలు చేయడం జరుగుతుందని అదేవిధంగా జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుంచి 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిదాదాపుగా రూ.57 వేల కోట్ల పేద ప్రజలపై భారం వేయడం జరుగుతుందని కావున పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో రాబోయే రోజులో ప్రజలే తగిన గుణపాఠం చేపుతారన్నారు. అనంతరం వారు ఏడికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ అనుబంద సంఘాల అధ్యక్షలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తా..

- నూతన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న అరుణ్‌బాబు , నూతన కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎంపి గోరంట్ల మాధవ్,

నూతన కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

అన్ని శాఖ అధికారులను సమన్వయం చేసుకొని శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీసత్యసాయి జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ఆరుణ్‌బాబు తెలియజేశారు. సోమవారం సాయంత్రం 05:22 గంటలకు కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బదిలీపై వెళుతున్న కలెక్టర్ పి.బసంత్‌కుమార్ నుండి చార్జ్ తీసుకున్నారు. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణలతో కలెక్టర్ అరుణ్‌బాబును ఆశీర్వదించారు. నూతన కలెక్టర్‌కు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, సిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డిఓలు రాఘవేంద్ర, తిప్పేనాయక్, ఎఎస్‌పి కె.వి.ఆర్.కె.ప్రసాద్, పిఆర్‌ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాదికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓవిజయ్‌కుమార్, డ్వామాపిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ ఎస్ డా.ఎం.టి.నాయక్, డిఇఓ మీనాక్షి, బిసి వెల్ఫేర్ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, డిఐపిఆర్‌ఓ ఎన్.వేలాయుధం, డిసిఓ కృష్ణనాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టుపరిశ్రమల శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, కలెక్టరేట్ తదితర అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా స్వాగతం పలికారు.

పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఆర్‌డిఓ భాగ్యరేఖ ,నూతనకలెక్టర్‌ను ఆలింగనం చేసుకొని అభినందిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్ స్వాగతం పలుకుతున్న సిపిఓ విజయ్‌కుమార్

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.గౌతమి

- 2003లో గ్రూప్-I ఉత్తీర్ణత - అభినందనలు తెలిపిన జిల్లా ఉన్నతాధికారులు
- జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

నూతనంగా బాధ్యతలు చేపడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

కలెక్టర్‌ను ఆశీర్వదిస్తున్న పండితులు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా సోమవారం ఎం.గౌతమి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక పూజల అనంతరం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నూతన జిల్లా కలెక్టర్‌కు కలెక్టరేట్ ఉద్యోగులు మరియు జిల్లా ఉన్నతాధి కారులు ఆర్డీఓ మధుసూదన్, డిఐపిఆర్‌ఓ గురుస్వామిశెట్టి, ఎల్‌డిఎం నాగరాజరెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తిలు పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలియచేశారు.

జిల్లాలో అభివృద్ధికి అవకాశాలు మెండు :

అభివృద్ధికి చక్కటి అవకాశం వున్న జిల్లాల్లో అనంతపురం జిల్లా ఒకటని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. గతంలో జిల్లాలో ఆర్డీఓగా పనిచేసిన అనుభవంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందు నిలుపుతానన్నారు. జిల్లాల విభజన అనంతరం జిల్లాల విస్తీర్ణం పెరిగినప్పటికి కలెక్టర్ బాధ్యతలు పెరిగాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా పరిపాలనలో మార్పులు వచ్చాయన్నారు. ప్రజలకు మరింత అందుబాటులో వుంటూ సేవలు అందించే అవకాశం దక్కిందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికి అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆర్డీఓ నుండి జిల్లా కలెక్టర్ దాకా :

నూతన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మొదటగా 2007 నుండి 2009 వరకు చిత్తూరు జిల్లాలో ప్రొబేషనరీ డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2009 నుండి 2012 వరకు అనంతపురం ఆర్డీఓగా పనిచేశారు. అనంతరం 2012-2015 వరకు నెల్లూరు డ్వామా పిడిగా, 2015-2019 వరకు టిటిడి డిప్యూటి ఇఓగా, 2019-2022 వరకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా 2022-2023 వరకు తిరుపతి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సిఇఓగా పలు పదవులలో పనిచేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధి నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చూపిన చొరవ ద్వారా అక్కడి ప్రజల మన్ననలు పొందారు. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకోవడంలోను వారికి పునరావాసం కల్పించడంలో చేసిన కృషికి గుర్తింపు లభించింది. అంతేకాక కరోనా సమయంలో లాక్‌డౌన్ సందర్భంలో ఇక్కడ చిక్కుకుపోయిన వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని వారి సొంత రా ష్ట్రాలకు పంపడంలో జాయింట్ కలెక్టర్ ఎం.గౌతమి కీలకపాత్ర పోషించారు.

కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న ఉన్నతాధికారులు

అభినందనలు తెలిపారు. అంతకు ముందు ఆర్‌అండ్‌బి అతిది: గృహంలో బస చేసిన జిల్లా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ స్వాగతం పలికారు. కలెక్టర్ చాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిఆర్‌ఓ గాయత్రిదేవి, కలెక్టరేట్ ఎఒ విజయలక్ష్మి,

నేడు..రేపు తాడిపత్రి నియోజకవర్గంలో నారాలోకేష్ పర్యటన

- పాదయాత్ర విజయవంతానికి జెసి సోదరులు భారీ సన్నాహాలు - ఏర్పాట్లలో జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డిలు

పెద్దపప్పూరు

అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం, బుధవారాల్లో తాడిపత్రి నియోజక వర్గంలో పర్యటిస్తున్నారు. పెద్దపప్పూ రు, యాడికి మండలాల్లో ఈ పాదయాత్ర ఉంది. రాయలచెరువులో భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేస్తున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నారాలోకేష్ పాదయాత్రను విజయవంతం చేసి తన తడాఖా ఏంటో చూపించాలని జెసి సోదరులు భారీ సన్నాహాలు చేస్తున్నారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి నారాలోకేష్ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఇప్పటి వరకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో 845 కిలోమీటర్లు నడిచారు. సోమవారం 15.40 కిలోమీటర్లు నడిచారు. తాడిపత్రి నియోజకవర్గం మండలంలో 67వ రోజు కింద పాదయాత్ర నిర్వహించనున్నారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోకి నారా లోకేష్ పాదయాత్ర చేరుకోగానే సింగంగుట్టపల్లిలో స్థానికులతో మాటామంతి ఉంటుంది. ఉదయం 7.35 గటలకు సబ్‌జిల్లా-1లో స్థానికులతో భేటి, ఉదయం 8:25 గటలకు సబ్ జిల్లా-2లో స్థానికులతో సమావేశం, 10 గంటలకు చాగల్లులో మత్స్య కారులతో సమావేశం ఉటుంది. 11 గంటలకు పెద్దపప్పూరులో దూదేకులతో ముఖాముఖి, 12 గంటలకు పెద్దపప్పూరు శివారులో భోజన విరామం, 3 గంటలకు బుడగ జంగాలతో ముఖి, 4 గంటలకు పెద్దపప్పూరు శివారు నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. 4:25 గంటలకు పెద్దపప్పూరు సుంకులమ్మ కాలనీలో చేనేతలు, స్థానికులతో సమావేశం, 4:35 గంటలకు పెద్దపప్పూరు పోలీస్‌స్టేషన్ వద్ద రజకులతో సమావేశం, పెద్దపప్పూరు రామకోటి వద్ద బుడగ జంగాలతో సమావేశం, 4:55గంటలకు పెద్దపప్పూరు జడ్పి హెచ్‌ఎస్ వద్ద విద్యార్థులు, స్థానికులతో బేటి, 5:05 గంటలకు చిన్నపప్పూరు స్థానికులతో సమావేశం, 6:10 గంటలకు గార్లదిన్నెలో స్థానికులతో సమావేశం, 7 గంటలకు పసలూరులో స్థానికులతో సమావేశం నిర్వహించి అక్కడే విడిది కేంద్రంలో బస చేస్తారు. ఈ విధంగా నారా లోకేష్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటన విజయవంతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి తాడిపత్రి ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డిలు భారీ సన్నాహాలు చేస్తున్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు జిల్లా నలుమూలల నుండి విచ్చేసి ప్రజల నుండి 141 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతగా పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలోపరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యత కలిగిన పరిష్కారం చూపాలన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

విద్యుత్ సమస్యలతో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది

- ఉమా మహేశ్వరనాయుడు

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిరసన చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో తీవ్ర విద్యుత్ సమస్యతో రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని సోమవారం అనంతపురం జిల్లా, కళాయణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచిర్యాలీగా 132 కెవికె సబ్ స్టేషన్ వరకు ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషణ్ ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తర్వాత డిఇ కార్యాలయంలో ముందు కాసేపు నిరసన చేయగా అధికారి వచ్చి తేదేపా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ సమస్యల పట్ల ఏ మాత్రం పట్టించుకోవడం లేదని పలు మార్లు అయితే చార్జీలు పెంచడం, రైతంగానికి నాణ్యమైన విద్యుత్ సరైన సమయంలో అందించక పోవడంతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మీటర్లు బిగించే విషయంలో ఉన్న శ్రద్ధ నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించే విషయం కూడా ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన తెలిసిన తెదేపా నాయకులు

సబ్‌స్టేషన్‌వద్ద నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

బ్రహ్మనముద్రం ఏప్రిల్ 10 ప్రభాత వార్త, : విద్యుత్ చార్జీల పెంపుపై తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు తెదేపా కార్యకర్తలతో కలిసి కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు అదేశాల మేరకు వేపులపర్తి సబ్‌స్టేషన్‌వద్ద నిరసన తెలిపారు జగన్‌రెడ్డి మోసపురెడ్డి కుడిచేతితో ఇచ్చి ప్రజల వెన్నువిరిచి కరెంట్‌బిల్లులు,బస్‌చార్జీలు,పెట్రోల్,డీజిల్‌పై మోయలేని భారంవేసి ఎడమచేతితో దోచుకుంటున్నారని అన్నారు.రైతుల పక్షపాత ప్రభుత్వం అనిచెప్పుకొనే వైసీపి దమ్ముంటే అనంతపురం రైతులకు వందశాతం సబ్సిడీతో డ్రిప్,స్ప్రింక్‌లార్‌లు రైతులకు అందించాలని అన్నారు.వైసీపి పాలనలో రైతులను మరింత అప్పులపాలు చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందని వేపులపర్తి సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపిన కన్వీనర్ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు

పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ టిడిపి నిరసన

ట్రాన్స్‌కో కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఏపిసిపిడిసిఎల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరుల పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన ఎంపిటిసి చిక్కన్న

నాయకుల సమక్షంలో వైకాపా కండువా వేసుకున్న ఎంపిటిసి చిక్కన్న

బొమ్మనహాళ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలోని వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి స్వగ్రామంలో నేమకల్లు ఎంపిటిసి చిక్కన్న సోమవారం తిరిగి సొంత గూటికి చేరి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిటిసి చిక్కన్న మాట్లాడుతూ.. కొంతమ ంది బలవంతం చేయడంతో ఆదివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీలో చేరడం జరిగిందని, కన్నతల్లిలాంటి వైకాపాను వదిలి టీడీపీ కండువాను వేసుకున్నందుకు చాలా మనస్థాపానికి గురై వెంటనే సోమవారం వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఇక నుంచి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉంటూ వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకుల సమక్షంలో వైఎస్ఆర్‌సిపి కండువా వేసుకుని కన్నతల్లి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిపి యు.పద్మ, సర్పంచులు పరమేశ్వర, కృష్ణ, యోగేశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, దేవన్న, నేమకల్లు గాదిలింగ, మాజీ ధర్మకర్త వన్నూరుస్వామి, తిప్పేస్వామి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, సురేష్, శంకరప్ప, నేమకల్లు వైస్ ప్రెసిడెంట్ తిమ్మప్ప, అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు, శాంతయ్య, జగన్, వీరన్నగౌడ్, అరెసముద్రం వీరన్న గౌడ్, దర్గాహొన్నూరు బడిగే వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి - మంత్రి ఉషాశ్రీ చరణ్

- నేడు అయ్యగార్లపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

శెట్టూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శెట్టూరు మండల పరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తుకార్యక్రమంను చేపట్టి మా నమ్మకం నువ్వే జగన్న అంటూ ప్రతి ఇంటికీ తిరుగుతూ మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసంను వివరిస్తూ జగనన్న పాలనపై మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంజునాథ్, సర్పంచు భారతి, మండల ఎంపిపి లక్ష్మిదేవి, సోమనాథ్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సర్పంచు తిమ్మార్ తిమ్మరాజు, వైఎస్ఆర్ఇసిపి నాయకులు, శివన్న యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్, శెట్టూరు మండల కన్వీనర్ శివన్న యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్, శెట్టూరు మాజీ సర్పంచు బొమ్మజిరమేష్, పోస్ట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే చేశారు.. రాళ్లు పాతారు

- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న రైతులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని బండూరు, కొనగనహళ్లి, ఉంతకల్లు, ఉద్దేహాళ్, రెవెన్యూ గ్రామాలలో గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భూములు కొన్ని గ్రామాల్లో కొనుగోలు చేసి తక్కువ భూమి ఉన్న ఎక్కువ భూమి రిజిస్ట్రేషన్ అయి ప్రస్తుతం అవకతవకలు జరిగాయని, వాటిని పట్టించుకోకుండా బండారు గ్రామ పంచాయితీలో రాళ్లు నాటడంపై అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బండారు రెవెన్యూలో 180 మంది కాతాదారులు ఉన్నారని, ఆ ఖాతాదారులకు సంబంధించి 3వేలరాళ్లు అవరం ఉండగా, ప్రస్తుతం 1500 రాళ్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఉంతకల్లు గ్రామంలో 718 ఖాతాలు, ఉద్దేహాళ్ గ్రామంలో 1302 ఖాతాలు, కొనగనహళ్లి గ్రామంలో 1455 ఖాతాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత రైతులు సమక్షంలో రాళ్లు పాతితే బాగుంటుందని రైతులు అంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తున్న అధికారులు, భూములు మార్పులు, చేర్పులు, మ్యుటేషన్లు, గత సంవత్సరం నుంచి నేటి వరకు లేక పోవడంపై భూములు కొన్నవారు, అమ్ముకున్న వారు పలు ఇబ్బందులకు గురవుతన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని బ్యాంకులలో రైతులు తీసుకున్న రుణాలు, రెవెన్యూవల్ సమీపించే లోపు భూములను సరి చేసి రైతులకు బ్యాంకు రెన్యూవల్ అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

గృహాలపై ఎల్‌టి లైన్‌ను తొలగించండి

- కాంగ్రెస్ నాయకుడు కోరి నాగరాజు

విద్యుత్ ఏఈకి అర్జీ ఇస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో హెచ్‌డిపి కింద నూతనంగా విద్యుత్ ఎల్‌టి లైను తీసుకెళ్లారని, వేసవిలో గృహాలపై నిద్రించే వారికి గృహాలపై మరమ్మత్తులు చేసుకునే వారికి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని సోమవారం దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన పిసిసి డెలిగెట్ సభ్యుడు కోరి నాగరాజుతోపాటు కొంత మంది విద్యుత్ ఎఈ లక్ష్మిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. గ్రామాలలో గృహాలపై ఎల్‌టి విద్యుత్‌లైన్ తీసుకుని రాకూడదని, అత్యవసరమైన సమయంలో గృహాల వారి అనుమతులు తీసుకోకుండా ఎల్‌టి లైన్ లాగడం చట్టపరమైన నేరమని, గతంలో దర్గాహొన్నూరు గ్రామంలో ఎల్‌టి విద్యుత్ వైర్ తెగి, ఐదు మందికూలీలు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అలాంటి వైర్లు గృహాలపై నుంచి లాగి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం మంచిది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని విద్యుత్ లైన్ మార్చాలని, లేనిచో ఆ కాలనీ వాసులు అందరూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

జగనన్నే మా భవిష్యత్తుకార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలో గంగవరం గ్రామంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యాదవ సంఘ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకుని రానిచో వాలెంటీర్లకు నోట్ చేసుకోమని తెలిపారు. గత ప్రభుత్వాల కన్నా జగన్ ప్రభుత్వము పరిపాలన బాగా ఉందలో లేదోనని ప్రజలను అడిగి తెలుసుకుని బాగుంటే మీ ఇంటికి స్టిక్కర్‌ను అతికించుకోవాలని, లేనిచో వద్దని చెప్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, ఎంపిటిసి ప్రసాద్, సర్పంచు ఎం.రోజా, వాలెటీర్లు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

-మల్లాపల్లి, పుట్టగుండ్లపల్లి పంచాయతీల్లో మా నమ్మకం నువ్వే జగన్

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండలంలోని మల్లాపల్లి, పుట్టగుండ్లపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం వైసిపి నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా మల్లాపల్లి పంచాయతీ కళ్లగేరితాండా, మొట్రపల్లిలో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్, సత్యసాయి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్‌రెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ మెంబర్ పాటూరి లక్ష్మిరెడ్డి, సర్పంచు శివానంద, ఉపసర్పంచు శ్రీరాములు, గురుమూర్తి, పంచాయతీ కన్వీనర్ మల్లికార్జున, ఎంపిటిసి మాబుసాబు ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్ కెసి శ్రీనివాసరెడ్డి, హుసేన్‌సాబ్, ఆదిమూర్తి, గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారికి జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ గత చంద్రబాబు పాలనకు ప్రస్తుత జగనన్న పాలనకు తేడాను వివరించి జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వారికి తెలిపి యోగక్షేమాలు తెలుసుకుని ప్రతి ఇంటి వద్ద పది నిమిషాలు గడిపి వారి దగ్గర నుండి 8296082960కు మిస్డ్ కాల్ ఇప్పించారు. పుట్టగుండ్లపల్లి పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీలో సర్పంచు నర్సిరెడ్డి, ఎంపిటిసి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సచివాలయం కన్వీనర్లు రాజారెడ్డి, బూచేపల్లి ఆనంద్, స్థానిక వైసిపి నాయకులు శంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, బూచేపల్లి రామచంద్ర, రాము వార్డు మెంబర్ వినోద్, టవల్ ఆదినారాయణరెడ్డి, వాలంటీర్లు కృష్ణనాయక్, శ్రీనివాసులు, రాఘవేంద్రరెడ్డి, శారద, నరేష్, వినోద, పురుషోత్తం, విజయ్, మంజునాథ్, ఈశ్వర్‌నాయక్, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ బసంత్‌కుమార్

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పరిశీలించారు. పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత, ఉర్దూ పాఠశాల, వివేకానంద, ఉదయకిరణ్ ఇంగ్లీష్ పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులతో పాటు పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. ఈ కార య్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, ఎస్ఐ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని కనకదాసు విగ్రహం వద్ద తెలుగుదేశంపార్టీ నాయకులు ప్లకార్డులు చేతబూని రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చాక పేద, మధ్యతరగతి ప్రజలపై బాదుడు పెరిగిపోయిందని, విద్యుత్ చార్జీలు, నిత్యావసరవస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, తదితర వాటిపై వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు పెంచారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

35వవార్డులో మా నమ్మకం నువ్వే జగన్

స్టిక్కర్ అతికిస్తున్న జయప్ప

హిందూపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో ఆ వార్డు కౌన్సిలర్ మద్దన జయప్ప ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకుని ఇంటింటికి స్టిక్కర్ అతికించారు. ఈ కార్యక్రమంలో మనోహర్, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కనీ ్వనర్లు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

హిందూపురం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : 2024 ఎన్నికల్లో వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో హామి ఇచ్చినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దేవళ్ల మురళి, కొల్లకుంట అంజనప్ప, టిడిపి వడ్డెర రాష్ట్ర సాధికార మెంబర్ హనుమయ్యలు తెలిపారు. సోమవారం హిందూపురం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు 173 జిఒ తీసుకొచ్చి సత్యపాల్ కమిటీ వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వడ్డెర కార్పోరేషన్‌కు 132 కోట్ల నిధులు కేటాయించి వడ్డెర్లను ఆర్థికంగా నారా చంద్రబాబునాయుడు ఆదుకున్నారని, కొండ క్వారీల్లో పనిచేసే వడ్డెర్ల భద్రత కోసం గత ప్రభుత్వ హయాంలో జిల్లా వెల్ఫేర్ కమిటీలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కులవృత్తి, చేతివృత్తిదారులకు ఆదరణ పథకం తీసుకొచ్చి ఎంతో మందికి నారా చంద్రబాబునాయుడు అండగా నిలిచారన్నారు. కొందరు వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం హాస్యాస్పదంగా వుందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చి నాలుగు ఏళ్లు గడుస్తున్నా కార్పోరేషన్‌కు ఒక్కరూపాయి నిధులు ఇవ్వలేదని పేరుకే కార్పోరేషన్ తప్పా వడ్డెర్లకు ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. జగన్ ప్రతిపక్షనాయకునిగా వున్నప్పుడు వడ్డెర్లను ఆదుకుంటామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక నట్టేట ముంచారని ఆరోపించారు. వడ్డెర్లకు ఏదైన అభివృద్ధి ఆర్థిక భరోసా లభించింది అంటే అది గత టిడిపి ప్రభుత్వ హయాంలోనేనన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లపై బురదజల్లే విధంగా మాట్లాడితే సహించబోమని వైకాపా నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొంగటిపల్లి శ్రీనివాసులు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మృతి చెందిన విద్యార్థి వద్ద తల్లి విలపిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : గగన్‌తేజ్‌రెడ్డి (16) అనే 10వ తరగతి విద్యార్థి సప్లమెంటరీ గణితం పరీక్ష వ్రాసేందుకు గోరంట్లకు ద్విచక్రవాహనంలో వస్తుండగా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన గొల్లన్న గారి ఆదినారాయణరెడ్డి, పార్వతమ్మ దంపతుల కుమారులు అరవిందరెడ్డి, గగన్‌తేజ్‌రెడ్డిలు ఇద్దరు అన్నదమ్ములు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష వ్రాయడానికి వారి స్వగ్రామం రెడ్డిచెరువుపల్లి నుండి ద్విచక్రవాహనంపై బయలుదేరి వస్తున్న సమయంలో పులగుర్లపల్లి వద్ద జాతీయ రహదారిలో విద్యార్థి హాల్‌టికెట్ కింద పడిపోయినట్లు గమనించి వెనుకాల చూస్తున్న సమయంలో ద్విచక్రవాహనం డివైడర్‌ను ఢీ కొట్టడంతో గగన్‌తేజ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి అరవిందరెడ్డికి గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పరీక్ష వ్రాయడానికి వెళ్లిన కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఎమ్మెల్యే నాగేంద్ర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

బళ్లారి, ఏప్రిల్10, ప్రభాతవార్త ; బళ్లారి రూరల్ క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యాలు, సార్వజనికులతో సరళరీతిలో గౌరవనీయమైన వ్యక్తిత్వంతో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర నాయకత్వం చూసి నగరంలోని 25వ వార్డు రేడియోపార్కు బీజేపీ నాయకులు రంజిత్‌నాయుడు, శబరీష్‌ల నేతృత్వంలో వంద మందికి పైగా కార్యకర్తలు సోమవారంనాడు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోకి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగేంద్ర, ఏదేని అభివృద్ధి జరగాలంటే స్థానిక ప్రజలతో కలిసిమెలిసి ఉండాలని, ప్రజా ప్రతినిధిగా కాకుండా ప్రజల్లో ఒకరిగా మెలిగినప్పుడే ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధికి తెలిసి వస్తాయని, ప్రజల అభిప్రాయం, అభివృద్ధిలో వారి సహకారం తీసుకోకుండా ఎటువంటి అభివృద్ధి చేయడం కుదరదని, దీనిని తాను గుర్తించి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంలో బీజేపీ నాయకులు సందీప్, వినోద్, గురు, గణేష్, అక్షయ్, వినయ్, ఉపేంద్ర, మహేష్, విక్రమ్, గౌతమ్, శేఖన్న, విజయ్, నవీన్, షమీ ఉల్లా, జానీ, సంతోష్, మంజు, నవీన్‌కుమార్ తదితర వందమందికి పైగా నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకుల్ని అభినందిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర

రేపు వజ్రకరూరులో రక్తదాన శిబిరం

-సామాజిక కార్యకర్త యం.పి.మల్లికార్జున

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఈనెల 12న బుధవారం వజ్రకరూరు మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని 18 సంవత్సరాలు వయసు దాటిన ఎవరైనా రక్తదానం చేయవచ్చని సామాజిక కార్యకర్త యం.పి.మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, ఫాదర్ ఫెర్రర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జగజ్యోతి శ్రీ బసవేశ్వరుని జయంతోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాతలు ఇచ్చే రక్తం తలసేమియా, క్యాన్సర్ రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంచేసి పలువురి ప్రాణాలు నిలపాలని పిలుపునిచ్చారు.

వైసీపీ తరుపున ఇంటింటికెళ్లి స్టిక్కర్లు అతికిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తపై చర్యలు తీసుకోండి

-ఫోటోతో పాటు సీడీపీఓకు ఫిర్యాదు చేసిన తెలుగు యువత నాయకులు

సీడీపీఓ కార్యాలయంలో జూనియర్ సహాయకునికి వినతిపత్రం అందిస్తున్న తెలుగు యువత నాయకులు

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొందని వారు విడుదల చేసిన ఫోటో (వృత్తంలో) అంగన్‌వాడీ కార్యకర్త

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఎస్సీ కాలనీకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త రత్నమ్మ గత రెండు రోజుల నుండి వైసీపీ చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికిస్తోందని ఆమెపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు లక్ష్మినారాయణ, నరేష్ సోమవారం ఉరవకొండ సీడీపీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ మీ ఇళ్లకు స్టిక్కర్లు అతికించుకోకపోతే బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు పౌష్టికాహారం ఏమీ రావని, ప్రభుత్వ పథకాలన్నీ రద్దవుతాయని చెప్పి అంగన్‌వాడీ కార్యకర్త కాలనీ ప్రజలను బెదిరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వహించకుండా వైసీపీ తరుపున ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న ఆమె సెంటర్‌లో ఆయాను కూడా అందుబాటులో ఉంచడంలేదన్నారు.

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీయంఎస్‌యంప కార్యక్రమం

-గర్భవతులకు జాగ్రత్తలు సూచించిన వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ పావని

గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, ఏప్రిల్ 10 ప

13 ఏళ్ల బాలుడికి పేస్ మేకర్ అమరిక

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కనేకల్ మండలంలో 8వ తరగతి చదువుతున్న గౌతమ్ అనే 13 ఏళ్ల బాలుడు తరగతి గదిలో వుండగా వున్నట్లుండి కళ్లు తిరిగి పడిపో యాడు. ఏమైందోనని వెంటనే ఆర్డీటి ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఇసిజి, ఇతర ప్రాథమిక పరీక్షలు చేశారు. గుండె వేగం నిమిషానికి 60-70 సార్లు వుండాల్సింది ఈ బాలునికి కేవలం 30 సార్లు మాత్రమే వుంది. రక్తపోటు కూడా బాగా తగ్గిపోయింది. దీంతో వెంటనే అక్కడి వైద్యులు అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి తీసుకురాగా సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ అతని పరిస్థితి గమనించి ఐసియులో తాత్కాలిక పేస్ మేకర్ అమర్చి మరింత లోతుగా పరీక్షలు చేసి అతనికి పుట్టుకపోతేనే గుండెలో కండక్షన్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాటు ఒక చిన్న రంధ్రం కూడా వుందని తెలిసింది. కండక్షన్ వ్యవస్థ మన గుండె నిర్ధారిత వేగంతో కొట్టుకునేందుకు కారణం అవుతుంది. అది లేనప్పుడు తగినంత వేగం లేకపోవడం గానీ, లేదా బాగా ఎక్కువ వేగంతో కొట్టుకోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. గుండె కొట్టుకున్నప్పుడల్లా విద్యుత్ సిగ్నళ్లు మన గుండె గుండా వెళ్తాయి. వాటివల్లే గుండె సంకోచించడం, వ్యాకోచించడం వుంటుంది. ఈ బాలునిలో కండక్షన్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల గుండె నిమిషానికి 30 సార్లు మాత్రమే కొట్టుకుంటోంది. దీన్ని గమనించి బాలునికి వెంటనే పేస్ మేకర్ అమర్చడం జగిందన్నారు. గుండె నిమిషానికి 60 సార్లు కంటే తక్కువ కొట్టుకుంటే ఇది వెంటనే తెలుసుకుని విద్యుత్ సిగ్నళ్లు పంపుతుంది. దానివల్ల గుండె వేగం పెరుగుతుంది. ఇలాంటి కేసుల్లో అవి జీవితాంతం వుండాలి. అవి వున్నా సాధారణ జీవనానికి ఏమి ఇబ్బంది వుండదు. ఎంచక్కా తినచ్చు, ఆడుకోవచ్చు, అయితే దాదాపు 15 ఏళ్ల తరువాత ఇందులో బ్యాటరీ అయిపోతుందని, అప్పుడు మళ్లీ మార్చుకోవాలన్నారు. ఎప్పట కప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. గౌతమ్ గుండె సాధారణంగా కొట్టుకోవడం, గాయం కూడా పూర్తిగా మానడంతో అతన్ని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపివేశారు. ఇంత తక్కువ వయసులో పేస్ మేకర్ అమర్చాల్సి రావడం రాష్ట్రంలోనే ఇదే మొదటి సారి. ఈ విషయం తెలిసి రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నుండి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నందువల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ నిరంతరం అప్రమత్తంగా వుంటూ ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణం స్పందించాలని డాక్టర్ మూడే సందీప్ వివరించారు.

బాలుని ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలియచేస్తున్న కిమ్స్ సవేరా వైద్యులు సందీప్

ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే తగ్గించాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అర్బన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు శాంతియుత ధర్నా కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా వున్న 33 కెవి సబ్‌స్టేషన్ ముందు అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుట్టా బుగ్గయ్యచౌదరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 57 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం చాలా బాధాకరమని స్మార్ట్ మీటర్లు అంటూ రైతులపై 6 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడానికి సిద్ధంగా వున్నారని టారిఫ్ కుదింపులు స్లాబ్‌ల మార్పు ఫిక్సెడ్ చార్జీలు అదనపు డిపాజిట్ల రూపంలో 7 మార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఈ విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపి ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నటువంటి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్లకార్డులు చేతబూని శాంతియుతంగా నిరసనలు నినాదాలు చేస్తూ పోరాటం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు వైస్‌చైర్మన్ బోయ కృష్ణకు మార్, సీనియర్ నాయకులు సద్దల చెన్నప్ప, మణికంఠ బాబు, చెక్క నాగేంద్ర, డిష్ ప్రకాష్, సైఫుద్దీన్, టిఎన్ ఎస్ఎఫ్ లక్ష్మీనరసింహ, ఎన్‌బికె ఫ్యాన్స్ శ్రీధర్‌రాయల్, పవన్ కుమార్, మధుసూదన్, వడ్డె లోకనాథ్, మణి సుబ్ర మణ్యం, చింతా భాస్కర్, అనిల్‌నాయుడు, బోయ రమణ, నారాయణస్వామి, మదన్‌మోహన్, ఇస్మాయిల్, బాలకృష్ణ, అంకే గంగాద్రి, సికిందర్, గోవిందు, గురు, జయప్రకాష్, సులోచనమ్మ, రమాదేవి, సాయి ఈశ్వరి, నూర్ జహాన్, జరీనా, నూరున్ని, చంద్రమ్మలతో పాటు అనేక మంది తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందచేస్తున్న అర్బన్ బ్యాంకుచైర్మన్ జెఎల్ మురళీధర్, తదితరులు

పెంచిన విధ్యుత్ చార్జీలు తగ్గించాలి
- విధ్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన టిడిపి నాయకులు

గాండ్లపెంట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం పెంచిన విధ్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల టిడిపి నాయకులు విధ్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టిడించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు పెరిగిన విధ్యుత్ చార్జీలకు నిరసనగా మండల టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా కదిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు కదం తొక్కారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుండి విధ్యుత్ సబ్ స్టేషన్ వరకు ప్రదర్శనగా వెళ్ళారు. అనంతరం సబ్ స్టేషన్ ఎదుట టిడిపి మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు వైసిపి ప్రభుత్వం విధ్యుత్ చార్జీలను ఏడు సార్లు పెంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతుల బోర్ల వద్ద మీటర్లు బిగించి రైతులను నిలువునా ముంచేందుకు వైసిపి ప్రభుత్వం మరో కుట్రకు తెరలే పిందని విమర్శించారు. అంతేకా కుండా తరుచూ విధ్యుత్ చార్జీలను పెంచుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తోందని ఆరపించారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పెంచిన విద్యుత్ చార్జీలను ప్రజలపై భారం పండకుండా వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు ప్రసాద్, దాసిరెడ్డి, రమేష్, లోకేష్, తాజుద్దీన్, దాదాపీర్, నరసింహ ములు, కుమార్, వెంకట రమణ, నాగరాజు, అమీర్, బావ తదితరులు పాల్గొన్నారు.

విధ్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

నమ్మినందుకు నట్టేట ముంచారు
- వైకాపా సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

గత సార్వత్రిక ఎన్నికల్లోఓ వైకాపా పార్టీని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచుతున్నారని వైకాపా సర్కారుపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ సోమవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను పలు మార్లు పెంచారని ఆరోపణలు గుప్పించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు విద్యుత్ కొరత లేకుండా చూశారని, వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై పెనుభారం మోపుతున్నారని, ఇది ఎంత వరకు సమంజసమో తెలపా లని డిమాండ్ చేశారు. 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి 57వేల కోట్ల భారాన్ని విని యోగదారులపైన వైకాపా సర్కారు మోపుతోందని విమర్శలు గుప్పించారు. సంక్షేమం పేరుతో ఒక చేత్తో ఇచ్చి మరో చేతి నుంచి లాక్కుంటున్నారని తెలిపారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, వైకాపా పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పోలీసులు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకుని టీడీపీ నాయకులతో మాట్లాడి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు బాబ్‌జాన్, పర్వీన్‌భాను, మోపూరి శెట్టి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, చెన్నకేశవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు

పెంచిన విధ్యుత్‌చార్జీలు తగ్గించాలంటూ టిడిపి నాయకులు నిరసన

నల్లచెరువు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

పెంచిన విధ్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సోమవారం మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబు సాహేబ్‌ల ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ జాతీయ రహదారి 42 నుండి విధ్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన కొన సాగించారు. అనంతరం విధ్యుత్ ఏఈ అధికారి వాగ్దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలను చాలా వరకు పెంచారని ప్రజలు, రైతులు చిరు వ్యాపారులు విద్యుత్ చార్జీ బిల్లులు కట్టుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. పెంచిన విధ్యుత్ చార్జీలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడ తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలమర్లవాండ్లపల్లి పంచాయతీ సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, ఎద్దుల అంజనప్ప, రమేష్, గుత్తా ప్రసాద్, కరుణాకర్ నాయుడు, మదన్‌కుమార్ నాయుడు, సోమ్లానాయక్, శ్రీరాములు,గుత్తి కృష్ణ,బడా అంజి, పులకుంటపల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణలు పాల్గొన్నారు.

ఏఈ వాగ్దేవికి వినతీపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

సబ్‌స్టేషన్ ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

కరెంట్ చార్జీలు పెంచడం బాధాకరం

తనకల్లు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు రాష్ట్రంలో విధ్యుత్ చార్జీలు ఏడు దఫాలుగా పెంచడం బాధాకరమని, అలాగే మోటార్లకు మీటర్లు బిగించడం, విధ్యుత్ కోతలు, వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్ ఇవ్వకపోవడం అదేవిధంగా ప్రజలపై మరియు రైతులపై జగన్ ప్రభుత్వం కోట్ల భారాన్ని మోపడం జరిగింది. వీటిపై తనకల్లు మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో తనకల్లు మండ్లంలోని కోటూరు సబ్‌స్టేషన్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇప్పటికైనా వైసిపి పార్టీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రజలపై పడ్డ భారాన్ని రైతులపై పడ్డ భారాన్ని తగ్గించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శాఖ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, బీగం శంకర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, పిజి మల్లికార్జున, సోంపాల్యం నాగభూషణ, కొర్తికోట మాజీ ఎంపిటిసి మంజునాథ, మురళి, శంకర్‌నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్, బొలెరో వాహనం ఢీ- ఒకరు మృతి

తనకల్లు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బిటి క్రాస్ సమీపంలో బొలెరో వాహనమును కంటైనర్ ఢీకొనడంతో వెంకటలక్ష్మి(40) అక్కడిక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కర్నాటక రాష్ట్రం చిన్నసంద్ర గ్రామానికి చెందిన 8 మందికి తీవ్ర గాయాలవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు విఛారణ చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నాటక రాష్ట్రం చిన్నసంద్ర గ్రామం నుండి కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనంకు వెళ్ళి స్వామివారి సన్నిదిలో పిల్లలకు పుట్టవెంట్రుకలు తీయించుకొని తిరుగు ప్రయాణంలో మార్గం మద్యలో బిటి క్రాస్ జాతీయ రహదారిలో ప్రమాదం జరిగినట్లు తనకల్లు ఏఎస్సై నరసింహులు తెలిపారు. ప్రమాదానికి గురైన 8మందిని మెరుగైన వైద్యం కోసం కదిరి నుండి బెంగళూరుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో మృతి చెందిన వెంకటలక్ష్మి

కరాటాతోనే ఆత్మరక్షణ

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కరాటతోనే ఆత్మరక్షణ సాధ్యపడుతుందని హరి స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ పేర్కొన్నారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని హరి స్కూల్‌లో నిర్వహించిన కియో చపాన్ షాతోకాన్ కరాటే అసోషియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కరాటే నేర్చు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అంతకు ముందు పంచ్, కిక్స్, కతాప్‌బ్రిక్స్, అమ్మాయిలు ప్రత్యేకంగా చసిన సెల్ఫ్ డిఫెన్స్ అబ్బుర పరిచాయి. ప్రతిభ కనబర్చిన 19 మంది ఎల్లో బిడ్స్ దృవీకరణ పత్రాన్ని కరస్పాండెంట్ అందజేశారు. విద్యార్థులకు అన్ని రకాలుగా కరాటే మెలుకువలు నేర్పిస్తున్న మాస్టర్ ఆక్తర్ వలిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ వసుందర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దృవీకరణ పత్రాలు చూపుతున్న విద్యార్థులు

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ని 14వవార్డులో సోమవారం నిర్వహించిన గడవగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటి ంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరించారు. నాలుగేళ్ల పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన మొత్తాన్ని వివరించారు. అదేవిధంగా వృద్ధులకు ఫించన్లు అందుతున్నాయా, అర్హులందరు సంక్షేమ పథకాలు పొందుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వార్డులో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సమస్యలు ఏవైనా వుంటే పరిష్కరించాలని ఆయన అధికారులకు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

యాడికి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

వేసవికాలాన్ని పురస్కరించుకుని మండల ప్రజలు, ప్రయాణీకులకు తాగునీటి సౌకర్యం కోసం మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో సోమవారం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్ర మోహన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకట నారాయణ, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు సభ్యులు మేకల రామచంద్ర, బాలపెద్దయ్య, దాసరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, బాలారెడ్డి, భార్గవ్, రంగ, దూడ్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు, కాసా చంద్రమోహన్

గుండెపోటుతో పొట్ట రాఘవరెడ్డి మృతి

అమడగూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన పొట్ట రాఘవరెడ్డి (50) అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు వున్నాడు. పొట్ట రాఘవరెడ్డికి గతంలో ఒకమారు హెంబ్రస్ట్రోక్ రావడంతో హఠాత్తుగా మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబసభ్యులకు పలువురు ప్రగాఢసానుభూతి తెలిపారు.

మృతి చెందిన పొట్ట రాఘవరెడ్డి (ఫైల్‌ఫోటో)

విలేఖరి ఈశ్వరయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని పోరాటకాలనీలో నివాసం వుంటున్న విలేఖరి ఈశ్వరయ్య కుటుంబసభ్యులను సోమవారం బిజెపి నాయకులు పరామర్శించారు. ఈశ్వరయ్య కుమారుడు గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బిజెపి నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి అండగా వుంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, కంబగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరయ్య కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బిజెపి నాయకులు

అర్చక సమస్యలపై ఈ నెల 18న సమావేశం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమస్యలపై చర్చించడానికి అనంతపురం నగరంలోని పాతూరులోని శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి ఆలయంలో ఈనెల 18వతేదీన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు వైపి ఆంజనేయులు ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి రెండు జిల్లాల ఆలయ కార్యనిర్వహణ అధికారులు హాజరవుతారని కావునా అర్చకులు ఈ సమావేశానికి హాజరై తమ సమస్యలను విన్నవించాలని ఆయన కోరారు.

నేడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్ హాలులో మంగళవారం కదిరి తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ ఫోరం ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరు అవుతారని, కదిరి టిడిపి ముస్లిం మైనార్టీ ఫోరం నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇఫ్తారు విందు కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా హాజరు కావాలని వారు కోరారు.

13న చెరువు వేలం

యాడికి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులో చేపలు పట్టుకొనుటకు వేలం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి అరుణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వతేదీన ఉదయం 11 గంటలకు రాయలచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు 22,500 రూపాయల దరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు. హెచ్చుపాట దారునికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జూన్ 29వతేదీలోపు చెరువులో చేపలు పట్టుకొనుటకు అనుమతులు వుంటాయని, శరతులు వర్తిస్తాయని గ్రామ కార్యదర్శి అరుణ్ తెలిపారు. పంచాయతీ నియమ నిబంధనలను అనుసరించి వేలం వుంటుందని ఆయన తెలిపారు.

రైతుకలు తార్పలిన్ పట్టలుపంపిణీ
- మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

శింగనమల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల, కల్లుమడి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను సోమవారం ఏఓ చిన్నమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆహార భద్రత పథకంలోభాగంగా రతులతో సమావేశం నిర్వహించి 59 మంది రైతులకు తార్పాలిన్ పట్టలు పంపిణీ చేసినట్లు ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఓబులేసు చేతులు మీదుగా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఖరీఫ్, రబీకి సంబంధించి 2022-23లో ఈ పంటలో బుకింగ్ చేసిన పంటలను, పంట నమోదు పత్రం, సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బంది వద్ద తీసుకోవాలని ఆమె రైతుకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ ఆదినారాయణ, పంచాయితీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు తార్పాలిన్ పట్టలు పంపిణీ చేస్తున్న ఏఓ చిన్నమ్మ

కాలవ శ్రీనివాసులతో టీడీపీ నేతలు

శింగనమల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

టీడీపీ యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర 66వ రోజు సోదనపల్లి క్రాస్ నుంచి పెద్దమట్లగొంది, చిన్న మట్లగొంది, సలకంచెరువు, కొరివిపల్లి, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లిగ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన అనంతపురం టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులను శింగనమల టీడీపీ నేతలు సి.వెంకటేష్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, ఎరిస్వామి, గడ్డం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాలవ శ్రీనివాసులుతో టీడీపీ నేతలు

ప్రత్యేక అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామిలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక గా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారా మలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

ఘనంగా రాములమ్మ 5వ వార్షికోత్సవం

యాడికి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

యాడికి మండలం చందన రోడ్డులో గల రాములమ్మ గుడి 5వ వార్షికోత్సవ వేడుకలను నిర్వాహకులు రంగనాయకులు, రామరాజు, రామ్మోహన్, కాలనీ వాసులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర

04ATP10_04ATP10.qxd 10-04-2023 PM 11:37 Page 1

గొర్రెల పెంపకానికి వ్యక్తిగత రుణాలు పంపిణీ చేస్తాం

- కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి సబ్సిడి రుణాలు అందజేశారు - టిడిపి యువనేత నారా లోకేష్

శింగనమల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

టిడిపి యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సోమవారం సోదనపల్లి క్రాస్ నుంచి చిన్నమట్లగొంది, పెద్ద మట్ల గొంది, సలకం చెరువు గుండా పాదయాత్ర కొనసాగింది. చిన్నమట్ల గొంది వద్ద యువనేత నారా లోకేష్‌ను శింగనమల యాదవ సంఘం ప్రతినిధులు కలిసి తమ సమ్యలను వివరించారు. శింగనమలమండల కేంద్రంలో యాదవులకు భవనం నిర్మించాలని, రాజకీయాల్లో పదవులు ఇచ్చి వారికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. గొర్రెలపెంపకానికి సబ్సిడి రుణాలు అందించాలని, యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసినిధులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ స్పందిస్తూ, యాదవులకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, యనమల రామకృష్ణుడిని, శాసనసభ స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా చేసింది తెలుగుదేశ ంపార్టీనేనని, పుట్టా సుధాకర్‌ను టీటీడీపీ చైర్మన్‌గా నియమించామని, గొర్రెల పెంపకానికి గత ప్రభుత్వంలో 4 లక్షలు చొప్ు్పన వ్యక్తగత రుణాలు మంజూరు చేశామని, తెలుగుదేశ ంపార్టీ అధికారంలోకి వచ్చాక కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి సబ్సిడి రుణాలు ఇస్తామన్నారు. శింగనమలలో యాదవ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిది డేగల కృష్ణమూర్తి, పెనుకొండ సవిత, బ్యాళ్ల నాగేంద్ర, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం గురించి తెలుసుకుంటున్న నారా లోకేష్

గొర్రెల కాపర్లతో మాట్లాడుతున్న నారా లోకేష్

పేద ప్రజలకు అండగా ఆర్‌డిటి : సిఓ రమేష్

- ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

రాప్తాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్పెయిన్ దేశం నుంచి ఇండియాకు వచ్చి కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలోని గ్రామాలను అభివృద్ధి చేసి అనాథలకు నిరుపేదలకు సహాయాన్ని అందిస్తూ ఆర్డిటి సంస్థను పేదలకు అంకితం చేసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గొప్ప మహానీయుడని ఆర్డిటి సిఓ రమేష్ తెలియజేశారు. రాప్తాడు మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామంలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు (ఆర్డిటి) వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 103 జయంతి వేడుకలను ఆర్డిటి స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం సభ్యులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 100 కెజిల కేకును కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఫ్ఫాదర్ ఫెర్రర్ పుట్టిన రోజున ప్రతి సంవత్సరం స్పందించు సహాయం అందించు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా మహిళా సంఘం లీడర్లు సభ్యులు హుండీలను పగలగొట్టి వచ్చిన డబ్బులను ఆర్డిటి సంస్థకు అందించారు. అనంతరం ఫాదర్ చేసిన సేవలను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో అనాథలకు నిరుపేదలకు ప్రతి ఒక్కరు తప్పకుండా సహాయం చేయా లని తెలిపారు. మనం ఎంత డబ్బు సం పాదించినా, ఎంత గొప్పగా బతికినా కానీ మన చుట్టూ ఉన్న పేద ప్రజలకు మన వంతు సహాయం అందించడం లోనే సంతృప్తి ఉందన్నారు. ఫాదర్ ఫెర్రర్‌ను ఆదర్శంగా తీసుకుని యువతి యువ కులు ఆయన అడు గుజాడల్లో నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి సభ్యులు కె.విజయలక్ష్మి సిద్దమ్మ, సిబిటి వేణు, జ్యోతి, నాగేంద్రమ్మ, రాములమ్మ, కె.నరసమ్మ, సరోజమ్మ, ఎ.లక్ష్మిదేవి, రాధా, లాతా ముత్యాలమ్మ, అపర్ణ రాజేశ్వరి కె.లక్ష్మిదేవి, ఎం. నరసమ్మ మేరీ పుల్లమ్మ, గాయత్రి, నాగలక్ష్మి, సుజాత, కె.లక్ష్మి నారాయణ, రాజా, జయ, రాము, వెంకటేష్, గంగాధర్, మత్తయ్య, శివయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

సమాజ హితమే సాహిత్య అభిమతం - శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్

అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో

సాహిత్యం ప్రధాన ఉద్దేశ్యం సమాజ హితమే అని, ఆ దిశగా కవులు, కళాకారులు కృషి చేయాలని శ్రీశ్రీ కళావేదిక చైర్మన్, ప్రభుత్వ జాషువా అవార్డు గ్రహీత, ఏపి సాహిత్య అకాడమీ పూరవ సభ్యులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అన్నారు. మహతి ఆడిటోరియంలో 48 గంటలు నిర్విరామంగా ఏర్పాటు చేసిన కళాకారుల ప్రదర్శనలు రెండో రోజు సోమవారం కొనసాగాయి. ఈ సందర్భంగా కవులు కళాకారులను ఉద్దేశించి చైర్మన్‌ప్రతాప్ మాట్లాడుతూ.. తమ సంస్థ పదకొండేళ్ల సాహితీ ప్రస్తానంలో వేలాది మంది కవులు, కళ్ళాకారులను గుర్తించి, ప్రోత్సహిస్తూ నిరంతరం వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడి సృష్టించిన ఘనత తమ సంస్థకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. యువకవులు సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేయాలని కోరారు. త్వరలో వంద మంది కవులతో శ్రీశ్రీ కళావేదిక ఇంద్రాణి ట్రస్టు ఆధ్వర్యంలో దుబాయ్‌లో అంతర్జాతీయ కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తా మని అందుకు పూర్తి ఖర్చులు తాను భరిస్తా అని ఇంద్రాణి ట్రస్టు చైర్మన్ కింగ్ ఇంద్ర అన్నారు. కవులు, కళాకారులని ప్రోత్సహించేందుకు తమట్రస్టు నుంచి ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక అధికార త్రపినిధి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు నేతృత్వంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాల్లో సోమవారం సాయంత్రం వరకు పాల్గొన్న 960 మంది కళ్ళాకారులను ముఖ్య అతిథులు, శ్రీనాథుని వంశీకుల సమక్షంలో సత్కరించినట్లు నిర్వహకులు తెలిపారు.

దళితులు, మైనార్టీలపై దాడులకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ ప్రభుత్వం

- ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకున్న అనంత పోలీసులు - నియంతలా వ్యవహరిస్తున్న సీఎం జగన్ - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వైసీపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మండి పడ్డారు. ఈ మేరకు సోమవారం ఛలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్తున్న సీపీఐ సహా దళిత, గిరిజన, బిసి, మైనార్టీ సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి వన్‌టౌన్‌పోలీస్ స్టేషణ్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దళితులు, మైనార్టీల పట్ల చిన్న చపు చూస్తోందని తద్వారా వారిపై దాడులు విపరీతంగాపెరిగాయని ఆసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, పెద్దయ్య, రమణ, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి బంగారు బాషా, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి నాయక్, ఎఐటి యుసి జిల్లా ఉపప్రధాన కార్య దర్శి మల్లికార్జున, నగర కార్యద ర్శి కృష్ణుడు, సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మునాఫ్, రాజు, ఆటో యూనియన్ నగర కార్యదర్శి కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాట్లాడుతున్న జాఫర్

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి - మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర పార్టీ కమిటీ పిలుపుమేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా పుట్టపర్తి సబ్ డివిజనల్ విద్యుత్ కార్యాలయం వద్ద పల్లెతో పాటు టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, 2014న టిడిపి అధికా రంలోకి వచ్చినప్పుడు 1.2 మిలియన్ల విద్యుత్ యూనిట్లలోటు ఉండేద న్నారు. 2019 నాటికి లోటు నుండి మిగులు విద్యుత్‌ను తెచ్చిన ఘనత మా నాయకుడు చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాడని, పవర్‌ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా అప్పులు తెచ్చి 57 వేల కోట్లు ఛారాన్ని ప్రజలపై మోపారన్నారు. ప్రభుత్వ సంస్థలలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా కమీషన్ల కోసం రూ.5 రూపాయల నుండి 9 రూపాయలు పెట్టి బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసి భారాలు మోపు తున్నారని, నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వడం లేదని, ఎప్పుడు సరఫరా నిలిపివేస్తారో తెలియదని, ఇష్టానుసారం కోతలు విది. స్తున్నారన్నారు. బల వంతం గా రైతుల మోటార్లకు మీటర్లు బిగించాలని చూస్తూ పగులగొడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి, జగన్‌కు వ్యతిరకంగా నినా దాలు చేశారు. అనంతరం ఎఇ శ్రీనివాస్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, కొత్తచెరువు రామకృష్ణ, సాలక్కగారి శ్రీనివాసులు, మహ్మద్ రఫి, రత్నప్ప చౌదరి, గుట్లపల్లి గంగాద్రి, మాలమనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

పిటిపిటౌన్1: ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

రైతుల సంక్షేమానికి కృషి - ఉత్తర కాలువకు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పెనకచర్ల డ్యాం నుండి ఉత్తర కాలువకు సోమవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నీటిని విడుదల చేశారు. కాలువ కింద పంటలను సాగు చేశామని వస్తున్న అరకొర నీటితో పంటలు ఎండుముఖం పడుతున్నాయని అందువల్ల నీటిని విడుదల చేయించాలని రైతులు విన్నివించటంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సంబందిత అధికారులతో చర్చించి 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయటంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన కత్రిమల, కోనేపల్లి, పాళ్యంతండా, అప్పాజిపేట, ఎద్దులపల్లి, సోరకాయలపేట, వంకరాజుకాల్వ, గజరాంపల్లి, పొగురూరు, నీలూరు రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తూనే వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి జనగ్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి భర్త వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క లూరు దిలీఫ్‌రెడ్డి, రూరల్ సచివాలయ కన్వీనర్ ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయ కులు హరినాథ్‌రెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర కాలువకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

స్పందనలో 78 పిటీషన్ల స్వీకరణ

అనంతపురం క్రైం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జిల్లా ఇన్‌చార్జ్ ఎసీప రాహులదేవ్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా వీరు ప్రజల నుంచి దాదాపు 78 పిటీషన్లను స్వీకరించారు. జిల్లా అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, ఆర్డ శ్రీనివాసులు, ప్రతి పిటీషనర్‌తో ముఖా ముఖిగా మాట్లాడి వారి పిటీషన్లకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహా లు, భర్త/అత్తారింటి వేదిం పులు, రస్తా వివాదాలు, భూ వివా దాలు, తదితర సమస్యలపై పిటీ షన్లు వచ్చాయి.

పిటీషన్లను స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

స్పందనలో 228 అర్జీలు

- అర్జీదారులందరికి న్యాయం జరగాలి - అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలి - జిల్లా కలెక్టర్ ఎస్.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం అనంత పురం నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్య క్రమంలో 228 అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఒ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీఒ మధుసూదన్, అన్సెట్ సిఇఒ కేశవనాయుడు, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించే అర్జీలను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో వాటిని నాణ్యతగా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కరిం చబడే పిటిషన్లు కూడా జిల్లా కేంద్రానికి వస్తున్నాయని, వీటిని పరిష్కరిం చాల్సిన అవసరం వుందన్నారు. పిటిషన్లు గడువు తీరే ంత వరకు వేచి చూడకుండా అధికారులు సకాలంలో వాటిని పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా వారికి వివిధ ప్రభు త్వ కార్యక్రమాల ద్వారా లబ్ది చేకూర్చేలా జిల్లా అధికారులు పనిచేయాల న్నారు. ఈ జిల్లాతో మంచి అనుబంధం వుందని తాను 2009లో అనంతపురం ఆర్డీఒగా పనిచేశానన్నారు. ఇదివరకే పనిచేసిన జిల్లాలో మరలా పనిచేసే అవకాశం చాలా తక్కువ మం దికి లభిస్తుందన్నారు. ప్రసు్తతం తనకు ఈ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా అవకాశం రావడం చాలా ఆనందగా వుందని, ఇక్కడి అధికారులతో చాలా మందితో తనకు పరిచయం వుందని, అలాగే జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ గతంలో రాజ ంపేట సబ్ కలెక్టర్‌గా పనిచేసిన ప్పుడు తాను కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేయ డం జరిగిందన్నారు. జిల్లా పునర్‌విభజన తరువాత 31 మండలాలు వున్నాయని అందరి అధికా రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని తెలి పారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న స్పందన పిటిషన్లు అన్నింటిని వెంటనే పరిష్కరించా లన్నారు. జగనన్నకు చెబుతాం అనే స్పందన లాగిన్ ఓపెన్ చేసుకుని అందులో సాటి స్ఫాక్షన్ రిపోర్టు ఓపెన్ చేసి ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రత్యేక శ్రద్ధతో నాణ్యతగా వాటిని పరిష్కరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలకు 34 శాఖలకు సంబంధి చిన అధికా రులు వెంటనే ఆ సమస్యలపై తీసుకున్న చర్యల గురించి నివేది కను సిపిఒకు పంపాలన్నారు. ఇన్ కరెక్ట్ ఎండార్స్‌మెంట్లు, ఫోటోగ్రాఫ్‌లు అప్లోడ్ చేయకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విద్యుత్ బాదుడుపై సబ్‌స్టేషన్ ముట్టడి చేసిన తెదేపా నాయకులు

ఆత్మకూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

వ్యవసాయంలో పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించి రైతాంగానికి వైకాపా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని తెదేపా నాయకులు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను ఏడు నుండి ఎనిమిది సార్లు పెంచి ప్రజలపై భారం వేశారని హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆత్మకూరు మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తెదేపా నాయకులు ముట్టడించారు. అనంతరం కొద్దిసేపు నినాదాలు చేస్తూ, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకు లు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో మీటర్లు బిగించి రైతాంగానికి వైకాపా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలు పెంపు, మోటర్లకు మీటర్లు బిగింపుకు వైకాపా ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేఖ నిర్ణయం పట్ల తెదేపా నాయకులు, కార్యకర్తలు భైటాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షులు పూల ఓబుళపతి, మైనార్టీ సెల్ హిందూపురం పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదరిటి, బాబా, గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య, నాయీ బ్రహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, ఎస్సీ సెల్ సభ్యులు ఓబుళేసు, తెలుగు యువత అధ్యక్షులు అంకె ఆనంద్, మాజీ ఎంపిపి మారెక్క, పద్మావతి, రామదాసు, అక్కులన్న, అడ్డెప్ప, రైతు సంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి, దొడ్డే కొట్టాల కొండన్న, సూధకర్‌రెడ్డి, ఎస్సీ మల్లన్న, ఈశ్వరయ్య, గ్యాస్ శీనా, నరసింహులు, యాలేరు మహేష్, బొమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ ధర్న నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

లీజు ఒక చోట తవ్వకం మరోచోట - లీజు పేరుతో మట్టి మాఫియా

- సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

బుక్కరాయసముద్రం ఎప్రిల్ 10 ప్రభాతవార్త

లీజు ఒకచోట తవ్వడం మరోచోట భూక్రమాలు మట్టి మాఫియా మట్టి వ్యాపారంలో బాధ్యుల పై చర్యలుతీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండుచేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సర్వేనంబర్ 396=7లో గ్రావెల్ తవ్వి అమ్ముకునే లీజుకు సంబందించిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భగ ఆయన మాట్లడుతు అనంతపురం నగరానికి కూతవేట దూరంలో భూకబ్జాలు భూ అక్రమాలు ఎలా జరుగుతున్నాయో ఈ ప్రాంతాన్ని చూస్తే తెలుస్తుందన్నారు. లీజు పేరుతో మట్టిమాఫియా పెరిగిందన్నారు. లీజుకు కేటాయించిన భూమిలో కాకుండా రైతుభూముల్లో రోడ్డవైపు అనుమతి లేని ఇతర ప్రాంతాల్లో భూముల్లో మట్టిని తవ్వుకుంటు అమ్ముకుంటున్నారు. ట్రాక్టర్‌కు 350 రూపాయలు చోప్పున వసులు చేసుకొనుచున్నారు. సమీపంలో ఉన్న రైతుల భూముల్లోని మట్టిని తవ్వుకొని అమ్ముకొనుచున్నారని బాధితుడు కూరపాటి సుదాఖర్ అనే రైతు వాపోచున్నారు. ప్రజా ప్రతినిదులు, అదికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సంబందిత రెవెన్యూ, మైనింగ్ అదికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నరు. వీటిపై బాదితులతో కలసి ఆర్డీఓను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప, మండల కార్యదర్శి కుళ్లాయప్ప, కమిటి సభ్యలు పుల్లయ్య, నెట్టికంటి ,హరి క్రిష్ణ, సంజీవరెడ్డి, ఎర్రన్న, పెద్దపుల్లయ్య, వెంకట రాముడు తదితిరులు పాల్గొన్నారు.

లీజు స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఘనంగా ప్రపంచ హోమియో దినోత్సవం

- డాక్టర్ హనుమాన్‌కు ఘన నివాలులు - హోమియో వైద్య విశిష్టతను వివరించిన డాక్టర్ పోగుల కుమారయ్య

అనంతపురం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఎలాంటి దుష్ప్రభావాలు లేని హోమియో వైద్యం మానవాళికి హోమియో వైద్య పితామహుడు డాక్టర్ క్రిష్టియన్ ఫెడరిక్ శామ్యూల్ హనెమాన్ ఇచ్చిన వరమని ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ పోగుల కుమారయ్య పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కమలానగర్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి ప్రణవ లీలా ఆశ్రమంలో డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలను రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోషియేషన్, ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ హోమియో ఫిజిషియన్స్ సం యుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్రీయ ఆయుస్ మెడికల్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి.నాగేశ్వరరావు, బకెట్ ఆయుష్ మెడికల్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పోగుల కుమారయ్య, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రామన్ని ప్రారంభించారు. వీరితోపాటు జగద్గురు పీఠం వివి రామకృష్ణ శాస్త్రి, డాక్టర్ పోగుల నాగేంద్రబాబు, రాజ్యలక్ష్మి ఆశ్రమం అధ్యక్షులు పరుచూరి సూర్యప్రకాష్‌లు హనుమాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమారయ్య మాట్లాడుతూ.. 80 దేశాల కుపైగా హోమియో వైద్యాన్ని ఆదరి స్తున్నాయని, ముఖ్యంగా భారతదేశంలో హోమియో వైద్యానికి లభిస్తున్న ప్రజాదరణ అమోఘమన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ అసోషి యేషన్ జిల్లా కార్యదర్శి రమణ, పిజి నాగభూషణం తదితరులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విటల్, రాంగోపాల్ బాలన్న, జి.వెంకటనాయుడువెంకట స్వామి, రామయ్య మారుతిప్రసాద్, సూర్యనారాయణ, ఉజ్జనయ్య, రామసుబ్బన్న, డాక్టర్లు షెక్షావలి, దుర్గా శర్వాణి, రఫియా, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్య విశిష్టతను వివరిస్తున్న డాక్టర్ పోగుల కుమారయ్య

జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్ శ్రీధరమూర్తి

అనంతపురం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.గౌతమి ఆమె చాంబర్‌లో అనంత రూరల్ మండల తహశీల్దార్ శ్రీధరమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాంను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట